అయ్యప్ప స్వామి మహా పడి పూజ

పాతబస్తీ గౌలిపురా డివిజన్ అంబిక నగర్ ప్రాంతంలో కందడి సునీల్ కుమార్ కన్నె స్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి అయ్యప్ప దీక్షాదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేశ్ గురుస్వామి, కందడి ప్రేమ్ రాజ్, కందడి విజయ్‌కుమార్, కందడి చంద్రశేఖర్, కందడి ఆనంద్‌కుమార్, కందడి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

– అబిడ్స్, నవంబర్ 18

ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం

ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు ఆల పురుషోత్తంరావు డాక్టర్ కె. లక్ష్మణ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అబిడ్స్ కట్టెలమండిలోని కాశీ విశ్వేశ్వర ఆలయంలో రెండు వందల మంది అనుచరులతో కలిసి పూజలు నిర్వహించి, అక్కడి నుంచి ప్రదర్శనగా రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి చేరుకుని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీలో చేరిన పురుషోత్తంరావు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పథకాలకు ఆకర్షితుడనై బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, కార్పొరేటర్‌లు జి. శంకర్‌యాదవ్, డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ భీష్వ పాల్గొన్నారు.

– అబిడ్స్, నవంబర్ 18

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

ప్రవీణ్‌కుమార్

అంబర్‌పేట, నవంబర్ 18 : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల నిధులను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో రూ.5900 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్న కూడా ప్రభుత్వం ఆ బకాయిలను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

బొడ్రాయి పునఃప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం

- పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- మొదటి రోజు గణపతి పూజ
- సాకలతో ఊరేగింపుగా వచ్చిన మహిళలు

బొడ్రాయి పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు

బొడ్రాయి ప్రతిష్ఠ పూజల్లో కార్పొరేటర్ పద్మారెడ్డి

అంబర్‌పేట, నవంబర్ 18: అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట బొడ్రాయి పునఃప్రతిష్ఠామహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గాంధీబొమ్మకు ఎదురుగా గల స్థలంలో నూతన బొడ్రాయిని ప్రతిష్ఠించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, యాగశాల పుణీతం, అఖండ దీపారాధన, అంకురార్పణ, వాస్తు, చతుషష్టి నవగ్రహ క్షేత్రపాలక మండపారాధన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు అగ్నిప్రతిష్ఠ, గణపతి, నవగ్రహ, రుద్ర సహిత స్థాపిత మండపదేవత హవనము, తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా అబర్‌పేట బొడ్రాయి పునఃనిర్మాణ కమిటీ కన్వీనర్ సి.శ్రీనివాస్‌ముదిరాజ్ నేతృత్వంలో దేవస్థాన సేవా సమితి ప్రధాన సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ చైర్మన్ పి.గిరిధర్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్ తదితరులు బొడ్రాయి(నిభిశిల) పునఃప్రతిష్ఠ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి తదితరులు మొదటి రోజు పూజల్లో పాల్గొన్నారు. బొడ్రాయి ఊరేగింపులో పలు బస్తీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బొడ్రాయి ఊరేగింపులో సాకలతో వస్తున్న మహిళలు

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నిజాం సాగర్‌లో ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి చేపలు వదులుతున్న తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

అబిడ్స్, నవంబర్ 18 : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సా యికుమార్ అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాం సాగర్‌లో ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి చేపలను వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ఇప్పటికే ప్రభుత్వం పలు పథకాలను కొనసాగిస్తోందని, మరిన్ని పథకాలు తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరతానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగుతోందని, ఏడాది కాలంలోనే అనేక పథకాలను తీసుకు వచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో భక్తిభావం పెంపొందించుకోవాలి

ఆధ్యాత్మికత చింతనతో ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు అన్నారు. కార్తిక సోమవారం సందర్భంగా ఆయన కాచిగూడ శ్యామ్ బాబా మందిర్‌లోని హనుమాన్ మందిర్‌లో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు దంపతులను పూజారులు సన్మానించారు.

– కాచిగూడ, నవంబర్ 18

ఇన్‌స్పెక్టర్ రవినాయక్‌కు సన్మానం

అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించిన నూనావత్ రవినాయక్‌ను గోషామహల్ నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, బోకే అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు అహ్మద్, బజన్ సింగ్, విజయ్ ముదిరాజ్, నరేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, నవంబర్ 18

ప్రజలకు అభివృద్ధిని అందించాలి

మెహిదీపట్నం, నవంబర్ 18 : ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అభివృద్ధిని అందించే నాయకులను ప్రజలు ఎన్నుకుంటారని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్‌ను నాందేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ మోయిన్ సన్మానించారు.

మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఇందిరాగాంధీ ఎక్స్‌లెన్సీ అవార్డు ప్రదానం

మహేశ్‌కుమార్‌గౌడ్‌కు అవార్డు అందజేస్తున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్

సుల్తాన్‌బజార్, నవంబర్ 18 : తెలంగాణ ప్రజలు జాతీయ సమైఖ్యత, మత సామరస్యం, శాంతి స్థాపనకై కృషి చేసి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆయనను తన నివాసంలో ఇందిరాగాంధీ ఎక్స్‌లెన్సీ అవార్డు–2024ను ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్‌ముదిరాజ్ శాలువా సత్కరించి అవార్డును ప్రధా నం చేశారు. ఈ సందర్భంగా రాజ్‌నారాయణ్ మాట్లాడుతూ.. తెలంగాణ లోని అన్ని వర్గాల ప్రజలను ఒకే తాటిపై నడిపిస్తూ వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఈ ఏడాది ఇందిరా గాంధీ ఎక్స్‌లెన్సీ అవార్డుకు మహేశ్‌కు మార్‌గౌడ్‌ని ఎంపిక చేసి ప్రదానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు, హైకోర్టు న్యాయవాది జి. సీతారామరాజు, తెలంగాణ ప్రదేశ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బి.వెంకటేశ్‌ముదిరాజ్, టీఐఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అక్తర్‌అలీ, నవ భారత నిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తుల హేమంత్, సెట్విన్ మాజీ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గౌని నరసింహాగౌడ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో భక్తిభావం పెంపొందించుకోవాలి

ఆధ్యాత్మికత చింతనతో ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు అన్నారు. కార్తిక సోమవారం సందర్భంగా ఆయన కాచిగూడ శ్యామ్ బాబా మందిర్‌లోని హనుమాన్ మందిర్‌లో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు దంపతులను పూజారులు సన్మానించారు.

– కాచిగూడ, నవంబర్ 18

పిల్లలకు చిన్ననాటి నుంచే మంచి లక్షణాలను నేర్పించాలి

పిల్లలకు చిన్ననాటి నుంచే మంచి లక్షణాలను నేర్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వల్లభా అన్నారు. బాలల వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఐదవరోజు నింబోలిఅడ్డా ప్రభుత్వ బాలికల సదనం సూపరింటెండెంట్ ఎన్.మైథిలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ హాజరై మాట్లాడుతూ.. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, విద్యార్థులు బాల కార్మికులుగా వెల్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల సదనం సిబ్బంది పాల్గొన్నారు.

–కాచిగూడ, నవంబర్ 18

రాష్ట్ర పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శిగా నర్సింగ్‌రావు

అంబర్‌పేట, నవంబర్ 18: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి(కార్యాలయం)గా అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన శంకర్‌గారి నర్సింగ్‌రావు నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ ఆయనకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ.. పద్మశాలి సమస్యల పరిష్కారానికి..పద్మశాలీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాణించే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. చేనేత వస్త్రాల వాడకాన్ని ప్రోత్సహించేందుకు తోడ్పాటునందిస్తానని చెప్పారు. గత ఆగస్టులో జరిగిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికల్లో తాను ఆదిలాబాద్ జోనల్ పరిధిలోని ఆరు జిల్లాలలో పని చేయడం జరిగిందన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో తనకు బాధ్యతలు అప్పగించినందుకు సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

అంగన్‌వాడీల్లో చిన్నారుల బాగోగులు చూసుకోవాలి

అంగన్‌వాడి టీచర్లతో సమావేశమైన కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాయాదవ్

కాచిగూడ, నవంబర్ 18 : అంగన్‌వాడీల్లో చిన్నారుల బాగోగులు సరిగా చూసుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమా యాదవ్ అన్నారు. డివిజన్‌లోని నింబోలిఅడ్డాలోని డివిజన్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం అంగన్‌వాడి టీచర్లతో ఆమె సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కవిత, టీచర్లు లావణ్య, తార, సారిక, శాంతాబాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలపై అవగాహన కల్పించాలి

క్రీడలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని బౌద్ధనగర్ కార్పొరేటర్ శైలజ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థుల కోసం స్పోర్ట్స్ రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు క్రీడా సామగ్రిని ఉచితంగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆటలు ఆరోగ్యంతో పాటు మనోవికాసాన్ని ఇస్తాయని, ప్రతిరోజూ గంట పాటు విద్యార్థులకు ఆటలు ఆడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

– సికింద్రాబాద్, నవంబర్ 18

రైలు ఢీకొని మహిళ మృతి..

కాచిగూడ,నవంబర్ 18 : పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. ఫలక్‌నుమాలోని వరంగడ్డ ప్రాంతానికి చెందిన చాందనీ బేగం(70) కూలీ. సోమవారం ఫలక్‌నుమా–బుద్వేల్ రైల్వేస్టేషన్‌ల మధ్య ఎల్‌సీ గేట్ వద్ద పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్ హయాంలో కల్తీలో దేశంలోనే నంబర్ వన్‌గా హైదరాబాద్

గౌలిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, నవంబర్ 18 : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్తీలో దేశంలోనే నంబర్ వన్‌గా హైదరాబాద్ నిలిచిందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. జ్ఞాన్‌బాగ్ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనమని అన్నారు. దేశంలోని కల్లీ ఆహారంలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. గౌలిగూడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడూ తనిఖీలు చేపట్టి కల్తీని అరికట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలలో హైదరాబాద్ నగరానికి మొదటి స్థానం దక్కిందని కాని ఇప్పుడు హైదరాబాద్‌లో కల్తీ పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో దళితులకు ఓ న్యాయం, ధనికులకు ఓ న్యాయమా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో అహ్మద్, మహేశ్‌గౌడ్, నరేశ్‌గౌడ్, విజయ్‌ముదిరాజ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై గీతం.. ఆవిష్కరించిన మంత్రి

సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మేరు సంఘం నాయకులు

అబిడ్స్, నవంబర్ 18 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శమని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌కు చెందిన ఉపాధ్యాయుడు రుద్రంగి రమేశ్ మేరు కులగణనపై రూపొందించిన పాటల సీడీని మంత్రి సోమవారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను భవిష్యత్తులో దేశం మొత్తం రోల్ మోడల్‌గా తీసుకుంటుందని తెలిపారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె. వెంకటేశ్, కీర్తి రాజ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన లేకపోడవంతోనే ప్రమాదాలు

ట్రాఫిక్ అడిషినల్ కమిషనర్ విశ్వప్రసాద్

టాఫిక్ వలంటీర్లకు సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న ట్రాఫిక్ అడిషినల్ కమిషనర్ విశ్వప్రసాద్

బేగంపేట్, నవంబర్ 18: ట్రాఫిక్ నిబంధనలపై చాలా మంది వాహనదారులకు అవగాహన లేకపోడవం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ అడిషినల్ కమిషనర్ విశ్వప్రసాద్ అన్నారు. సోమవారం బేగంపేట్ ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో 250 మంది ట్రాఫిక్ ఉల్లంఘన దారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ట్రాఫిక్ నిబంధలనపై అవగాహన కల్పించారు. ఉత్తర మండల ట్రాఫిక్ ఏసీపీ శంకర్రాజ్ నేత్వత్వంలో జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ వి.రాంచందర్, బేగంపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అడిషినల్ కమిషనర్ విశ్వప్రసాద్ మాట్లాడుతూ మద్యం సేవించి ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదని సూచించారు. నగరంలో ప్రతి సిటిజన్ ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. అలా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు 90 శాతం నివారించవచ్చునని చెప్పారు. ఆటో డ్రైవర్స్, ఆర్టీసీ బస్సు డ్రైవర్స్ కూడా నిబంధనలు పాటించడం లేదని వారు కూడా ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఐ సెంటర్ సిబ్బంది కృష్ణ, హీరో మోటార్స్ కార్ప్ సిబ్బంది సాదిక్, సాగర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మీ కోసంలో ఫిర్యాదు

మీ కోసం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్‌గుప్తా జీహెచ్ఎంసీ 14– సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విద్యాధర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్‌ల వినియోగం దుర్వినియోగం చేయడంపై ఫిర్యాదు చేశారు.

– అబిడ్స్, నవంబర్ 18

వెస్ట్‌బెంగాల్ వ్యక్తి ఆత్యహత్య

కాచిగూడ, నవంబర్ 18 : వెస్ట్‌బెంగాల్‌కు చెందిన వ్యక్తి ఆత్యహత్యకు పాల్పడ్డ ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కాచిగూడ ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్‌బెంగాల్ ప్రాంతానికి చెందిన సొహరాయి సంతల్ కుమారుడు సంతల్(43)సోమవారం నింబోలిఅడ్డా రైల్వేట్రాక్ సమీపంలోని కట్ట మైసమ్మ దేవాలయం దగ్గర ఉన్న ప్లెక్సీ ఐరన్ రాడ్‌కు ఊరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, నవంబర్ 18: విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..

బాలాజీనగర్, సత్యనారాయణ నగర్, క్రిస్టల్ గార్డెన్, గుడిమల్కాపూర్, హీరానగర్, సాయినగర్, పవన్ గార్డెన్, కెఆర్ కెఎం గార్డెన్, శివబాగ్, మహేశ్ నగర్, జయనగర్, శారదానగర్, గుడిమల్కాపూర్ కబడ్డీ స్టేడియం, మహావీర్‌నగర్, మార్కండేయ నగర్, ఎల్ఐసీ కాలనీ ప్రాంతాలు.

2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

అంబాగార్డెన్, గుడిమల్కాపూర్, క్రాంతినగర్, విజయ్ శ్రీ అపార్టుమెంట్, సాయిగార్డెన్, సాయిబాబా దేవాలయం, ధోబీ ఘాట్, మందులగూడ, ఉషోదయ కాలనీ, నవోదయ కాలనీ, వీబీజీ గార్డెన్, పూలమార్కెట్ ప్రాంతాలు.

2 నుంచి 3 గంటల వరకు..

అహ్మద్ కాలనీ, ఎండీలైన్స్, అక్బర్‌పురా, దుర్గానగర్, శాతం తలాబ్, రేతిగల్లీ, గోల్కొండ ఏరియా ఆస్పత్రి, బాలాహిస్సార్, బడాబజార్, మోహల్లాగంజ్, రిసాల బజార్, కటోరా హౌస్, ప్రియదర్శిని స్కూల్, గోల్కొండ పోలీస్ స్టేషన్, దేవదాస్ గూడ, దిలావర్షనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.